





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 03 ఆగస్టు 2025



ఘర్షణ వాతావరణంలో వాయిదా పడిన

## కౌన్సిల్ సమావేశం



మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్



హాజరైన కార్పొరేటర్లు

2లో

కర్నూలు, మేజర్ న్యూస్ : ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజల కొరకు పని చేయాల్సిన కార్పొరేటర్లు పగలు, ప్రతీకారాలు అంటూ సమావేశాలను ఘర్షణ వాతావరణాలుగా మలుచుకుంటూ అభివృద్ధిని ప్రజలకు ఆమడ దూరంలో ఉంచుతున్నారు. కర్నూలు నగరంలోని న్యూ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో శనివారం జరిగిన నగరపాలక సంస్థ సర్వసభ్య సాధారణ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, వైసిపి, టిడిపి కార్పొరేటర్లతో ప్రారంభమైంది. కర్నూలు నగరపాలక అభివృద్ధి పనుల నిమిత్తమై పలు అంశాలపై ప్రతిపాదనలు తెస్తూ ఆమోదం చేసుకోవాల్సిన సమావేశంలో రసాభసా వాదనలతో, నిరసనలతో కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. సమావేశంలో ముందుగా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కర్నూలు మెడికల్ కాలేజీ వద్దనున్న మసీదు షాపుల తొలగింపుపై చర్చ ప్రారంభమైంది. దీనికి సంబంధించి మంత్రి టీజీ భరత్ రాజకీయాలకు అతీతంగా రోడ్డు విస్తరణ పనులు చేయాలని, ప్రమాదాల కారణంగా చాలామంది చనిపోతున్నారని వ్యాపారం కంటే ప్రజల ప్రాణాలు ముఖ్యమని సూచించారు.

# జిల్లాలో యూరియా రగడ

- అధికార,ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం
- వివాదాస్పదమౌతున్న కొందరు
- టీడీపీ నేతల వ్యవహారం
- తలలు పట్టుకుంటున్న అధికార యంత్రాంగం
- యూరియా రెండు యూరియా బస్తాలే..
- నానో యూరియా వినియోగించాలంటున్న వ్యవసాయాధికారులు

2లో



జిల్లెల్ల రోడ్డు మీదనే యూరియా పంపిణీ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే అన్నదాతకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. జిల్లాలో యూరియా పుష్కలంగా ఉన్నా అక్కడక్కడ యూరియా కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు టీడీపీ నేతల వ్యవహారం వివాదాస్పదం అవుతోంది. యూరియా పంపిణీలో అధికార పార్టీ నాయకుల జోక్యంతో అధికార యంత్రాంగం తలలు పట్టుకుంటున్నారు. రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో పాటు డీలర్లు ఒకరికి రెండు బస్తాలు మాత్రమే ఇస్తామంటున్నారు. కొందరు డీలర్లు యూరియా ఇవ్వాలంటే డీఏపీతో పాటు నీళ్ళ మందులను కొనుగోలు చేయాలని మెలిక పెడుతున్నారు. రెండు, మూడు ఎకరాలు ఆపై ఉన్న రైతులు అధికారులు, డీలర్లు ఇచ్చే యూరియా ఏమి చేసుకోవాలని పెదవి విరుస్తున్నారు. తాజాగా నంద్యాల జిల్లా కేంద్రంలోని నంద్యాల నియోజకవర్గం జిల్లెల్ల, సాంబవరం గ్రామాల్లో యూరియా పంపిణీ వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.. నంద్యాల జిల్లాకు ఇప్పటి వరకు 9 వేల టన్నులపై చిలుకు యూరియా వచ్చింది. ఆగస్టులో మరో 3,500 టన్నుల యూరియా వస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాకు వచ్చే ఎరువులను డీలర్లకు సగబాగం, మార్క్‌ఫెడ్‌కు సగం పంపిణీ చేస్తారు. మార్క్‌ఫెడ్ నుంచి రైతు భరోసా కేంద్రాలతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు పంపిణీ చేస్తారు. ఆయా మండలాలు, గ్రామాలలోని వినియోగాన్ని పరిగణలోనికి తీసుకొని అధికారులు కేటాయింపులు కేటాయిస్తారు.

## అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ

- అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,73,452 రైతులకు రూ.183 కోట్లు లబ్ధి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

2లో




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ : అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,73,452 రైతులకు రూ.183 కోట్లు లబ్ధి కలిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2025- 26 మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి 3 విడతలుగా 20 వేల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు..

## శ్రీశైల జలాశయానికి తగ్గిన వరద..

- డ్యామ్ రెండు గేట్ల మూసివేత
- నాగార్జునసాగర్‌కు 6 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- ఇన్ ఫ్లో 1,88,791 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 2,27,118 క్యూసెక్కులు
- జలాశయంలో 200 టీఎంసీల నీటి నిల్వ



శ్రీశైలం,మేజర్ న్యూస్ : కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది.శనివారం ఉదయం వరకు ఎనిమిది గేట్ల ద్వారా నాగార్జునసాగర్కు నీటిని విడుదల చేస్తున్న అధికారులు సాయంత్రం సమయాని కి రెండు గేట్లను మూసివేశారు.కేవలం 6 గేట్ల ద్వారా 1,61,016 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా అదనంగా 66,102 క్యూసెక్కులు మొత్తంగా శ్రీశైల జలాశయం నుంచి 2,27,118 క్యూసెక్కుల నీటిని దిగు వకు విడుదల చేస్తున్నారు.రాత్రి 9 గంటల సమయానికి జూరాల, సుంకేసుల ప్రాజెక్టు ద్వారా శ్రీశైలానికి 1,88,791 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. జలాశయం బ్యా క్ వాటర్ ద్వారాపోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు35 వేల క్యూసెక్కులు,హెచ్ఎన్ ఎస్ ఎస్ కు 3,062 క్యూసెక్కులు, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అలాగే గడచిన 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 30,385 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 15.305 మిలియన్ యూనిట్లో,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 39.047 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.953 మిలియన్ యూనిట్ల విద్యుత్ను ఉత్పత్తి చేశారు.ప్రస్తుతం జలాశయంలో 200.6588 టీఎంసీల నీరు నిల్వ ఉండగా.. నీటిమట్టం 882.30 అడుగులకు చేరుకుంది.

రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి

## చెందుతుంది

- రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- రైతుల శ్రేయస్సు కోసం విశేష కృషి

2లో

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర మైనారిటీ న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా దర్శి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడతగా ఒక్కొక్క రైతుకు అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 5వేలు, పీఎం కిసాన్ ద్వారా రూ. 2వేలు మొత్తం రూ. 7వేలు రైతుల అకౌంట్‌కు జమ చేయడం జరిగింది.



-రైతుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

# రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది


దర్శిలో జరిగే కార్యక్రమాన్ని వీక్షిస్తున్న మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

**(మొదటిపేజి తరువాయి..)** ఈసందర్భంగా నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామంలో బుగ్గ రామేశ్వరం దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ జిల్లాస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని పీఎం, సీఎం ప్రత్యేక ప్రసంగాన్ని వీక్షించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతులు పంట వేసినప్పటి నుంచి ధాన్యం ఇంటికి వచ్చేవరకు ప్రభుత్వం అండగా ఉంటూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పంట వేసి నష్టపోయినట్లయితే వెంటనే వారికి ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ఇవ్వడం, రైతులందరూ ఈక్రాప్ పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయ రంగంలో విశేష మార్పుతో సబ్సిడీతో యంత్ర పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు రూ.4వేల నుంచి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ముఖ్యమంత్రి హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని అదే విధంగా అమరావతిలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఔటర్ రింగ్ రోడ్డు వంటి అభివృద్ధి పనులు చేసి రాజధాని రూపురేఖలు మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ ద్వారా 10సెంట్లు పైబడి ఉన్న రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు పెట్టుబడి ఆర్థిక సాయంగా ప్రతి సంవత్సరం రూ.20వేలు అందజేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మొదటి విడత ఖరీఫ్ సాగుకు రూ.7వేలు అందజేయడం జరుగుతుందన్నా. రెండో విడత రబీసాగుకు 7వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి కాలంలో మూడో విడత రూ.6వేలు చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నగదు ద్వారా రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎవరి మీద ఆధారపడకుండా ప్రభుత్వమే రైతుల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగేలా, మార్కెటింగ్ సౌలభ్యం పెంచడం ద్వారా వారు పండించిన పంటకు వారే ధర నిర్ణయించే స్థాయికి ఎదిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తోందన్నారు. జిల్లాలో ఉన్న 2,06,052మంది రైతాంగానికి రూ.140.57కోట్లు నగదు విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 22వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు రైతు సేవ కేంద్రాలు, మార్క్‌ఫెడ్, పాక్స్ ద్వారా అందజేయడం జరిగిందన్నారు. లబ్ధి పొందని వారు కంగారు పడకుండా సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వాటిని స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రతి రైతు ఈకేవైసి తప్పక చేయించుకుని ఉండాలన్నారు. ఎన్‌సిసిఐ పోర్టల్‌లో రైతుల బ్యాంకు ఖాతాకు ఆధార్‌ట్యాగ్ అయ్యేలా చూసుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద మిద్దె ఉన్న వారందరూ కూడా సోలార్ ఏర్పాటు చేసుకోవాలని వాటి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక మినహాయింపు ఇవ్వడంతో పాటు బ్యాంకు రుణాలు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు సంబంధించి 2,06,052మంది రైతులకు రూ.140.57కోట్ల మెగా చెక్కును మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. అలాగే గోస్పాడు మండలంలోని ఎం.కృష్ణాపురంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.

# ఘర్షణ వాతావరణంలో వాయిదా పడిన కౌన్సిల్ సమావేశం

**(మొదటిపేజి తరువాయి..)**

దీనికి సంబంధించి కొందరు కార్పొరేటర్లు అక్కడున్న షాపు నిర్వాహకులకు అద్దె ప్రాతిపదికన కాకుండ ఉచితంగా స్థలాలు కేటాయించి లేదా షాపులు ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గడియారం ఆసుపత్రి డెవలప్‌మెంట్‌కు సంబంధించి పదేళ్ల పాటు ఉచితంగా క్రెడాయి సంస్థ ఎంఓయు చేసుకోవడానికి ప్రతిపాదించడానికి 2వ వార్డు కార్పొరేటర్ హర్షియా సుల్తానా అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా అది ఏ పరిధిలోకి వస్తుంది, దాని సరిహద్దులు ఏమి అని తెలుసుకుని మీరు ఇచ్చిన సప్లిమెంటరీ అజెండాలో మార్పులు చేయాలని అందులో 4వ వార్డు అని ఉందని ఎప్పుడైన మేయర్ వార్డులకు వచ్చి చూస్తే ఎవరి సరిహద్దు ఎంతవరకు అనేది తెలుస్తుందని వ్యంగంగా ప్రశ్నించారు. అలాగే తాగునీటి అవసరాల నిమిత్తం గత కొద్దిరోజుల క్రితం జరిగిన పైప్‌లైన్ మరమత్తు పనుల్లో చాల జాప్యం ఏర్పడి ప్రజలకు తీవ్ర నీటి ఇబ్బందులు ఏర్పడ్డాయని ఇటువంటి పునరావృతం కాకుండా భవిష్యత్తులో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కొందరు కార్పొరేటర్లు తమ సమస్యలను తెలియజేసుకున్నారు. అలాగే ఈ కౌన్సిల్ సమావేశంలో 15వ ఆర్థిక సంఘం 2023-24కు సెకెండ్ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.16కోట్ల26లక్షల పనులు మంజూరు చేసి ఉన్నారు. వీటికి సంబంధించి నగరంలో వివిధ పనుల నిమిత్తం ఆమోదానికి ఉంచారు. ఆ పనులలో టైడ్ గ్రాంట్ కింద శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, తాగునీరు, వర్షపునీటి పునర్వినియోగం, అవగాహన కార్యక్రమాలకు సామర్థ్య అభివృద్ధి పనులకు రూ.9కోట్ల76లక్షలు, అలాగే అన్ టైడ్ గ్రాంట్ నిధుల కింద వివిధ వార్డుల్లో సిసి డ్రైన్లు, సిసిరోడ్ల నిర్మాణం, తారు రోడ్డు అభివృద్ధి పనులకు కేటాయించారు. ఇందులో మద్దూరు నగర్, లక్ష్మీనగర్, అశోక్ నగర్, కొత్తపేట, గిప్సన్ కాలనీ, ఎన్‌జిఓ కాలనీ వంటి ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్ల పనులు దిశా పోలీస్ స్టేషన్ నుండి శారదా నృత్య సంగీత కళాశాల వరకు రోడ్డు పనులు, రిచ్‌మండ్ విలాస్‌వరకు తారు రోడ్డు, మునగాల పాడు పంప్‌హౌస్ రహదారి మరమత్తులు ఈ జాబితాలో ఉన్నాయి. టైడ్ గ్రాంట్ కింద రూ.9.76కోట్లు, అన్‌టైడ్ గ్రాంట్ కింద రూ.6.50కోట్లు కేటాయించి మొత్తం రూ.16.26కోట్ల పనులకు కౌన్సిల్ ఆమోదం తెలపాల్సి ఉండగా వాగ్వివాదాలతో ముగిసిన వాయిదా పడిన కౌన్సిల్ సమావేశానికి ప్రస్తుతానికి తెరపడినట్లే అయ్యింది. దీనికి సంబంధించి 12వ వార్డు కార్పొరేటర్ క్రాంతి సి-బిల్స్ (లక్షలోపు) ఉన్న బిల్లులు సంబంధించి 2022-23సంవత్సరానికి కేవలం 8నెలల కాలంలో కోట్ల రూపాయలు స్వాహా జరిగాయని దీనికి అప్పటి ఎమ్మెల్యేలే కారణమంటూ దూషించారు. దీంతో ఒక్కసారిగా సమావేశ మందిరం రసాభసాగా మారింది. వెంటనే వైసిపి కార్పొరేటర్లు నిరసన తెలియజేస్తూ హాల్‌లో బైఠాయించారు. దీనికి సంబంధించి వెంటనే అతడిని సస్పెండ్ చేయాలని, మాటలు వెనక్కి తీసుకోవాలని అవినీతి జరిగినట్లు ఆధారాలుంటే విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ నిండు సభలో ఇలా దూషించడం, తిట్టడం సరి కాదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రూ.700కోట్ల అభివృద్ధి పనులు ప్రభుత్వం చేసిందని దీనిపై ఎక్కడా ఏ విధంగా మాట్లాడాలన్నా మేము సిద్ధంగా ఉన్నామని వైసిపి కార్పొరేటర్లు పేర్కొన్నారు. అలాగే సభ నుండి వాక్‌ఔట్ చేసి వెళ్లిపోయారు. దీంతో కోరం సంఖ్య బలం తగ్గడంతో మేయర్ బివై రామయ్య సభను వాయిదా వేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ పి విశ్వనాథ్, ఇంజనీర్, ఎంహెచ్‌ఓ, సిటీ ప్లానర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేయర్ బివై రామయ్య


మాట్లాడుతున్న కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి


ఘర్షణ వాతావరణంలో సభ

# జిల్లాలో యూరియా రగడ


జూలేపల్లెలో గోడౌన్‌కు తాళం వేస్తున్న దృశ్యం



పంపిణీ కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణ

**(మొదటిపేజి తరువాయి..)** గత కొద్ది రోజుల నుంచి యూరియా కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా యూరియా జిల్లాకు చేరుకోవడంతో రైతులు రైతు భరోసా కేంద్రాలతో పాటు సహకార సంఘాలు, డీలర్ల వద్దకు పరుగులు పెడుతున్నారు. శనివారం గోస్పాడు మండలం జిల్లెల్ల, సాంబవరం గ్రామాలలో యూరియా పంపిణీ వివాదాస్పదంగా మారింది. సాంబవరం ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణ రైతు బరోసా కేంద్రంలో కూర్చోని యూరియా పంపిణీని పర్యవేక్షించడాన్ని ప్రతిపక్ష వైసీపీ తీవ్రంగా తప్పుపడుతోంది. తన శాఖకు సంబంధంలేని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే పంపిణీలో జోక్యం చేసుకోవడాన్ని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లెల్లలో యూరియాను రోడ్డుపై ఉంచి అధికార పార్టీ నేతలకే పంపిణీ చేశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. సాంబవరంలో పంపిణీ అధికారిణి ఒకరు ఒకరికి రెండు బస్తాలు మాత్రమే ఇస్తామని, ఇంకా కావాలంటే డీలర్ల వద్దకు వెళ్లాలని ఉచిత సలహాలను అందించారు. గత ప్రభుత్వం ఐదేళ్ళల్లో ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడిన దాఖలాలు లేవని ప్రతిపక్ష వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. అదే మండలంలోని జూలేపల్లెలో టీడీపీ నాయకులు యూరియా గోడౌన్‌కు తాళం వేశారని ఆరోపణలు ఉన్నాయి. టీడీపీకి అనుకూలమైన వారికి మాత్రమే పంపిణీ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూలేపల్లెలో వైసీపీ సర్పంచ్ పుల్లయ్య యాదవ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను దుర్భాషలాడినట్లు టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. తనకు 50 బస్తాల యూరియా ఇవ్వాలని ఆయన కోరినట్లు చెబుతున్నారు. మూడు బస్తాలు మాత్రమే ఇవ్వగలమని అగ్రికల్చర్ అసిస్టెంట్ చెప్పడంతో మహిళా అధికారిణి అని చూడకుండా దుర్భాషలాడినట్లు తెలుస్తోంది. వ్యవసాయాధికారులు నానో యూరియా, నానో డీఏపీని వినియోగించాలని కోరుతున్నారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. యూరియా వినియోగించేందుకు ఇంకా సమయం ఉందని, తొందర పడాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు.

## అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ

**(మొదటిపేజి తరువాయి..)**

అందులో భాగంగా ఈరోజు మొదటి విడత కింద రైతుల ఖాతాల్లో 7 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2 లక్షల 70 వేల ఎకరాల్లో పంటలు సాగవుతోందని, 9 వేల 264 క్వింటాళ్ళ విత్తనాలను, ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.. యూరియాకు ఇంకా డిమాండ్ ఉందని, ప్రస్తుతం అన్ని రైతు సేవా కేంద్రాల్లో, పాక్స్ లో యూరియాను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వ్యవసాయంలో రైతులు నూతన టెక్నాలజీని వినియోగించుకొని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్ళాలని కలెక్టర్ రైతులకు సూచించారు..ఒకప్పుడు మనమందరం సేంద్రియ ఎరువులతోనే పంటలు పండించే వాళ్ళమని, కాలక్రమేణ ఎరువులు వేయడం, పురుగుల మందు చల్లడం లాంటివి చేస్తున్నామన్నారు.. వాటి ద్వారా పంట పెరిగినప్పటికీ, ఆరోగ్యానికి చాలా హానికరంగా మారిపోయిందన్నారు.. అందువల్ల మరల సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలన్నారు. యూరియా ను తగ్గించి నానో ఎరువుల వాడకానికి అలవాటు పడాలన్నారు.. జిల్లాలో న్యాచురల్ ఫార్మింగ్ కింద లక్ష 32 వేల ఎకరాలలో సాగు లక్ష్యం కాగా 52 వేల ఎకరాల్లో నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. పంటల సబ్సిడీ, పంటల ఇన్సూరెన్స్, అన్నదాత సుఖీభవ తదితర పథకాలకు ఈ క్రాప్ ఆధారంగా డేటా తీసుకోవడం జరుగుతుందన్నారు.. అందువల్ల రైతులందరూ ఖచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. డ్రోన్ టెక్నాలజీ ని ఉపయోగించుకుని రైతులు లబ్ధి పొందాలని కలెక్టర్ రైతులను కోరారు..జిల్లాలో 35 మందికి డ్రోన్స్ ని మంజూరు చేయడం జరుగుతోందన్నారు. డ్రోన్ ను ఉపయోగించడం వల్ల కొంతమందికి ఉపాధి రావడంతో పాటు ఇన్వెస్ట్మెంట్ తగ్గుతుందన్నారు.. జిల్లాలో రైతులు హార్టికల్చర్ పంటల సాగు ను పెంచాలన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను బట్టి, వ్యవసాయ అధికారుల సలహాలను తీసుకుని రైతులు పంటలు సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ 3 వేల 500 క్యూసెక్కుల మేరకు వెడల్పు చేయడం జరిగిందని, తద్వారా జిల్లాలో నీటి పారుదల సౌకర్యం పెరుగుతుందన్నారు. అలాగే 68 ట్యాంక్ లను పూర్తిగా నింపడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది కూడా గాజుల దిన్నె ప్రాజెక్ట్ కు కూడా నీటిని వదలడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.. సబ్ కలెక్టర్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి కి సంబంధించిన మెగా చెక్కును రైతులకు అందచేశారు... అదే విధంగా రైతులకు విత్తన సంచులను అందించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు మార్కెట్ చైర్మన్ మల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తహసిల్దార్ శేషఫణి, తదితరులు పాల్గొన్నారు.





# అన్నదాత సుఖీభవ కాదు..అన్నదాత దు:ఖీభవ

**కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు ఎఐసిసి సభ్యులు కర్నూలు జిల్లా ఇన్చార్జి లక్ష్మీ నరసింహ యాదవ్**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో 76.07 లక్షల మంది రైతులుంటే..అన్నదాత సుఖీభవ పథకానికి కూటమి ప్రభుత్వం ఎంపిక చేసింది కేవలం 47 లక్షల మంది రైతులనేనని వడపోతల పేరుతో 30 లక్షల మంది రైతులకు టోకరా పెట్టారనికాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు ఎఐసిసి సభ్యులు కర్నూలు జిల్లా ఇన్చార్జి లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. శనివారం నంద్యాల చెక్పోస్ట్ సమయంలో దామోదర్ సంజీవయ్య భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలు అందరికి కాదు..కొందరికే అని,రాష్ట్రంలో 76.07 లక్షల మంది రైతులుంటే.. కూటమి ప్రభుత్వం ఎంపిక చేసింది కేవలం 47 లక్షల మంది రైతులనే. వడపోతల పేరుతో 30 లక్షల మంది రైతులకు టోకరా పెట్టారని ఇప్పటికే గ్యాస్ సిలిండర్లు సగం మందికే ఇస్తూ, తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు కోత పెట్టి, ఇప్పుడు సుఖీభవ పేరుతో సగం మంది రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వమే రూ.20వేలు ఇస్తుందని ఎన్నికల ప్రచారంలోచంద్రబాబు ఊదరగొట్టారన్నారు. తీరా గెలిచాక కేంద్రం ఇచ్చే రూ. 6వేలతో ముడిపెట్టి నాలుక మడతేశారని, కేంద్రం ఇచ్చే రూ.6వేలు పక్కన పెడితే రాష్ట్ర నిధుల నుంచి కేవలం రైతుకి రూ.14 వేల రూపాయలే అన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో పెద్ద పెద్ద మాటలు చెప్పారని,కేంద్ర పథకానికి రాష్ట్రానికి ఏం సంబంధం అని మాటల తూటాలు పేల్చారన్నారు. కేంద్రం నేరుగా రైతుల అకౌంట్లో వేస్తున్నప్పుడు మీరెలా ఇచ్చినట్లు చెప్పుకుంటారన్నారు? రెండు కలిసే సమస్యే లేదన్నారు. ఇన్ని మాటలు చెప్పి ఇప్పుడు మీరెందుకు కేంద్రం నిధులతో లింక్ పెట్టారని మీరిస్తామని చెప్పిన రూ.20 వేలకు కేంద్రం వాటాను ఎందుకు జోడించారు ? హామీలు ఇచ్చేముందు కేంద్రం వాటాతో కలిపి అని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు.కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ పథకం దేశంలో ఉన్న రైతులందరికి తప్పా కేవలం ఏపీకే కాదు కదా దీనికి సిఎం చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20వేలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షులు అడ్మిన్ల జనార్ధన్,పిసిసి మెంబర్ నంద్యాల పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, ఓబిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ రమణ, అసంఘటిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పఠాన హబీబ్ ఖాన్,శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జి ఇస్మాయిల్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# జిల్లా క్రీడాకారులు పతకాలతో తిరిగి రావాలి

**– జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి**



జిల్లా జట్టుకు వీడ్కోలు పలుకుతున్న అతిథులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పల్నాడు జిల్లాలో నేటి నుంచి జరగబోయే 19వ రాష్ట్ర స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలలో జిల్లా క్రీడాకారులు విజేతలుగా తిరిగి రావాలని జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి ఆకాంక్షించారు. శనివారం కర్నూలు రైల్వే స్టేషన్ నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లే జిల్లా క్రీడాకారులకు ఆయన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అవినాష్ శెట్టి మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జిల్లా ఫ్లోర్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు మాట్లాడుతూ ప్రతిభ చూపి పతకాలు సాధిస్తే నజరానా అందచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శేషు, వెంకటలక్ష్మి, మాధవి, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మాకొద్దు బాబు.. ఈ స్మార్ట్ మీటర్లు

**– ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్**




స్మార్ట్ మీటర్లు మాకొద్దు అంటూ నిరసన తెలుపుతున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్ల వల్ల గతంలో కంటే అధిక బిల్లులు వస్తున్నాయని, మాకొద్దు బాబు ఈ స్మార్ట్ మీటర్లు అని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పుల్లా నరసింహులు, ముస్లిం జేఏసీ నాయకులు అబులైజ్‌లు అన్నారు. శనివారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ స్మార్ట్ మీటర్లు వద్దు.. ఈ దోపిడీ మాకొద్దు అంటూ గాంధీచౌక్ నుంచి నడిగడ్డ, నబీనగర్, ఆత్మకూరు బస్టాండ్, జుమ్మా మసీదు, తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఈ స్మార్ట్ మీటర్ల వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతన్నారని అన్నారు. ఈ స్మార్ట్ మీటర్ల వల్ల గతంలో కంటే అధికంగా వేల రూపాయలు ఎక్కువ వస్తున్నాయని ఆరోపించారు. ఈ స్మార్ట్ మీటర్లు బిగించవద్దు అని, ఇప్పటికే విద్యుత్ చార్జీలు పెరిగి కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు సాదారణ మీటర్ల ద్వారా వస్తున్న బిల్లులనే కట్టలేని పరిస్థితుల్లో ఉన్న ప్రజలపై స్మార్ట్ మీటర్లు బిగించి మరింత ఇబ్బందుల పాలు చేయవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ పార్టీ కన్వీనర్ అన్సర్‌బాష, డివైఎఫ్ఐ కార్యదర్శి శివ, నాయకులు సాయి, హరి, సురేష్, నరసింహ, అంకాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ నిధులు విడుదల



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేశారని పత్తికొండ మార్కెట్ యార్డ్‌చైర్మన్ ఆలంకొండ ఎస్.కే.నభిసాహెబ్, మండల టిడిపి అధ్యక్షులు కటార్‌కొండ మర్రి శ్రీరాములు తెలిపారు. కృష్ణగిరి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైవ్ కార్యక్రమలను వారు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కృష్ణగిరి మండలం లోని మొత్తం 13,945 మంది రైతులకు అన్నదాత సుఖీభవ నిదులు విడుదల అయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 5 వేలు కలిపి రూ. 7 వేలు చొప్పున రైతుల ఖాతకు జమ అవుతాయని అన్నారు. మండల పరిధిలో ని చిట్యాల గ్రామం లోని 1313 మంది రైతులకు, ఎరకలచెరువు లోని 671 మంది రైతులకు , కంబాలపాడు లోని 1104 మంది రైతులకు, పోతుగల్లు లోని 1621 మంది రైతులకు, కటార్‌కొండ లోని 1164 మంది రైతులకు అన్నదాత సుఖీభవ నిధులను వారి వ్యక్తి గత ఖాతలోకి జమ అవుతాయని తెలిపారు. అలాగే ఆగవేళి గ్రామం లోని 648 మంది రైతులకు, అమకతాడు లోని 1248 మంది రైతులకు, తోగర్చేడు లోని 843 మంది రైతులకు, ఆలంకొండ లోని 826 మంది రైతులకు, ఎస్.ఎర్రగుడి లోని 471 మంది రైతులకు, చుంచు ఎర్రగుడి లోని 835 మంది రైతులకు, మన్నేగుంట లోని 571 మంది రైతులకు, టి. గోకులపాడు లోని 389 మంది రైతులకు, కృష్ణగిరి లోని 1178 రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు జమ అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. మహేంద్ర, నాయకులు మదాపురం యు. గురుస్వామి, బోయబొంతి రాళ్ల రఫి, రామకృష్ణాపురం పి. దామోదర్ నాయుడు, పోతుగల్లు సాగునీటి సంఘం అధ్యక్షులు ఇ.సోమలింగన్న గౌడు, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి కృషి చేస్తా



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని 42వ వార్డు అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని 42వ వార్డు ఇంచార్జ్ తిమ్మారెడ్డి, తెదేపా నాయకులు మదన్‌లు అన్నారు. శనివారం 42వ వార్డులోని బాబా బృందావన్ నగర్, వాణిజ్య నగర్ కాలనీల్లో పారిశుద్ధ్య కార్మికుల చేత పారిశుద్ధ్య పనులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి పనుల్లో భాగంగా ఆయా కాలనీల్లో డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులు తొలగించినట్లు తెలిపారు. అలాగే కాలనీల్లో వెలగని వీధిదీపాలను గుర్తించి వీధిదీపాలు వేయడం జరిగిందన్నారు. వార్డులో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# నాగమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన నాయకులు



నాగమ్మకు నివాళులర్పిస్తున్న కోట్ల హర్షవర్థన్ రెడ్డి, సతీష్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు మండలం గొందిపర్ల గ్రామ పరిధిలోని సుందరయ్య నగర్ వైసిపి వార్డు సభ్యులు రాజశేఖర్ తల్లి నాగమ్మ శనివారం మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్థన్‌రెడ్డి, కోడుమూరు వైసిపి ఇంచార్జ్ డా. ఆదిమూలపు సతీష్‌లు నాగమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో వైస్ ఎంపిపి నెహెమియా, మండల కన్వినర్ మోహన్‌బాబు, మాజీ మండల ఉపాధ్యక్షులు డి వాసు, సర్పంచ్ శ్రీనివాసులు, విద్యాసాగర్, ఎంపిటిసి గోపాల్, రాజారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మోషే, సుధాకర్, శ్రీను, రాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు : జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రజలకు ఎవరైనా అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత నెల (జూలై)లో డ్రంక్అండ్‌డ్రైవ్ కేసులు 928నమోదు చేయగా ఒక్కొక్కరిపై రూ.3వేల నుండి రూ.10వేల వరకు జరిమానాలు విధించారన్నారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,790నమోదు చేయగా ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై నిరంతరం గట్టి నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న పోలీసులు

# గృహహింస చట్టం పై అసత్య ప్రచారం



**కర్నూలు వైద్యం, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో గృహహింస చట్టంపై అసత్య ప్రచారం నమ్మవద్దని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి విజయ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె తెలిపిన వివరాల మేరకు రాయలసీమ ప్రాంతానికి చెందిన కొన్ని స్వచ్ఛంధ సంస్థలు గృహ హింస 2025అమలుకు సంబంధించి ప్ర భుత్వంతో కలిసి పని చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. మహిళలకు రక్ష ణ కల్పించే గృహహింస చట్టం అమలు చేసే బాధ్యత పూర్తిగా మహిళా శిశు సంక్షేమ శాఖ కు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు.

# డయాగ్నోస్టిక్ బ్లాక్ తనిఖీ



వైద్యులతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి నందు న్యూడయాగ్నోస్టిక్ బయో కెమిస్ట్రీ రేడియాలజీ, పెథాలజీ, మైక్రో బయాలజీ బ్లడ్ బ్యాంక్ విభాగాలను ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శనివారం తనిఖీ చేశారు. రేడియాలజీ విభాగాన్ని తనిఖీ చేసి పరికరాలు, వైద్య సిబ్బంది గురించి ఆరా తీశారు. ప్రతిరోజు సిటీ స్కాన్ అల్ట్రా సౌండ్ ఎక్సరే ఎన్ని తీసుకున్నారని ఆరాతీసి, రిపోర్టులు పేషెంట్లకు తొందరగా అందించాలని హెచ్‌ఓడికి ఆదేశించారు. బయో కెమిస్ట్రీ విభాగంలో ల్యాప్టిస్టులు, సిబ్బంది గురించి ఆరాతీశారు. బ్లడ్ బ్యాంక్ విభాగంలో పరికరాలు రిజిస్టర్‌ను పరిశీలించి తలసేమియా కేసులను ఇన్వెస్టిగేషన్ టెస్టులపై ఆరా తీసి వైద్య పరికరాల పనితీరును తెలుసుకున్నారు.

# రాజధానిలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం

- డిమాండ్లను పరిష్కరించకపోతే ఉపేక్షించం
- బకాయిలను వెంటనే చెల్లించాలి
- కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో నాయకుల ఆందోళన





ధర్నాలో మాట్లాడుతున్న తిమ్మన్న, ప్రకాష్ రావు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 12వ తేదీన రాష్ట్ర రాజధాని విజయవాడలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మన్ కాకి ప్రకాష్‌రావు హెచ్చరించారు. శనివారం జిల్లా ఫ్యాప్టో సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు ఎక్కువగా అయ్యాయని బోధన సమయం ఇవ్వకుండ బోధనేతర పనులను అప్పుజెప్పడం సమంజసం కాదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలమైనప్పటికీ హామీలను నెరవేర్చలేదన్నారు. ఎస్‌టియు రాష్ట్ర నాయకుడు తిమ్మన్న మాట్లాడుతూ తెలుగు మాధ్యమాన్ని కొనసాగిస్తామని కూటమి నేతలు ఎన్నికల ముందు వాగ్దానం చేశారని అయితే ఇప్పటిదాక పట్టించుకోలేదన్నారు. పిఆర్‌సి గడువు పూర్తయిన రెండేళ్ల కాలం పూర్తయినప్పటికీ కొత్త కమిటీని వేయకపోవడం బాధాకరమన్నారు. మండల విద్యా శాఖ అధికారుల సంఘం నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ పేరుతో చిచ్చు పెట్టడం కంటే ఆ సమస్యను వీలైనంత వరకు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర నాయకుడు లక్ష్మయ్య మాట్లాడుతూ సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సేవాలాల్ నాయక్, కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నవీన్ పటేల్, గోకారి, జనార్ధన్, చంద్ర, శేషయ్య, నాగరాజు, రవి, నందీశ్వరుడు, రమేష్, సుజాత, మాధవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మను కలిసి వినతిపత్రాన్ని అందచేశారు.

# గురు శిష్యులు బందానికి తీపి గుర్తుగా దశమి మహోత్సవం

- కోరిన కోరికలు తీర్చే దేవుళ్లు
- నేటి నుంచి దశమి ఉత్సవాలు ప్రారంభం
- దశమి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఆలయ ధర్మకర్త పార్వతి





స్వాముల వారి ఆలయాలు



చింతలముని, నల్లారెడ్డి స్వాములు



స్వామివారి ఆశ్వం



ఆలయ ధర్మకర్త

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** కోటి మునులకు మేటి మునులు శ్రీ ఆది చింతలాముని, నల్లారెడ్డి స్వాములు విరాజల్లుతూ, భక్తుల కోర్కెలు తీర్చేవారన్నారు. మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో శ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు ఈనెల 3నుండి 5వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి, సర్పంచ్ శంకరమ్మ, గ్రామ పెద్దలు వెంకటరామిరెడ్డి, వెంక న్నలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిఏడాది శ్రావ ణమాసంలో శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాములు గురువు శిష్యులు బంధానికి ప్రత్యేకంగా దశమి ఉత్సవాలు జరుగుతాయన్నారు.

దశమి ఉత్సవాల సందర్భంగా స్వాముల ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 3వ తేది ఆదివారం చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురువు శిష్యులైన చింతలముని, నల్లారెడ్డి స్వాములను ప్రత్యేక పూలమాలలతో అలంకరించి రాత్రి ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుండి స్వామివారి ఆభరణాలను మేళతాళాలతో భజన భజంత్రీలతో ఆలయానికి తీసుకొచ్చి చింతలముని ఆశ్వాన్ని ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. 04వ తేదిన తెల్లవారుజామున కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ వంటి ప్రత్యేక పూజలునిర్వహించి, అనంతరం తరుగు ఊరేగింపులో స్వాములవారి ఆశ్వానికి భక్తులు పండ్లు, మిఠాయిలు తింటే భక్తులు కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. 05న మంగళవారం శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చివరి రోజు ప్రతి ఏడాది లాగానే రాక్షసులకు పశువుల బలిదానం సమర్పిస్తారు. మూడు రోజుల పాటు జరిగే దశమి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామంలో ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆస్పరి సిఐ మస్తాన్ వలి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**స్వామి వారి జీవిత చరిత్ర**

మహబూబ్ నగర్ జిల్లా గద్వాల తాలుక ముని చక్రవర్తి పల్లెలో మాల కేశవదాస్ తోట లక్ష్మీదేవి దంపతులకు సప్త ఋషుల వరప్రసాదంగా చింతలమునిస్వామి జన్మించారు. తిమ్మప్ప స్వామి గ్రామస్థులతో ప్రజలారా పడమర దిశలో చింత చెట్టు కింద జన్మించిన బాలుడిని తిమ్మప్ప రథోత్సవంపై పండబెట్టి రథోత్సవాన్ని నిర్వహించమని అక్కడి స్థల పురాణం చెబుతోంది. ప్రజలు ఆయన చెప్పినట్లు చేశారు. ఋషుల ఆజ్ఞ మేరకు మునిస్వామి తన 12వ ఏట స్వగ్రామం మందకల్లు వదిలి ఆస్పరి మండల పరిధిలోని తంగరడోన మజర గ్రామమైన తురువగల్లు గ్రామంలో అచ్చమ్మ పెద్ద ఓబుల్ రెడ్డి ఇంట్లో దాదాపు 12 సంవత్సరాలు పశువులకాపరిగా పని చేశారు. ఆ దంపతులు మునిస్వామిని సాక్షాత్తు దైవ స్వరూపుడు అని గ్రహించారు. వారి కుమారుడు నల్లారెడ్డి మునిస్వామి వెంట వెళ్లిపోయాడు. ఇలా గురుశిష్యులు గోనెగండ్ల, కలపర్తి, దొడగొండ, తొగలగల్లు, ఆదోని, దొడ్డనగేరి గ్రామాల్లో భక్తులకు మహిమలను చూపారు. చివరికి తంగరడోన గ్రామంలో జీవ సమాధి అయి భక్తుల నిరాజనాలను అందుకుంటున్నారు. అప్పటి నుండి ఈ గురు శిష్యుల దశమిఉత్సవాలు ప్రతి ఏటా వైభవంగా జరుపుకుంటారు.

## అద్దె చెల్లించని ప్రైవేట్ హాస్పిటల్ సీజ్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు: కో ఆపరేటివ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఉన్న ఓ ప్రయివేట్ ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు.గత కొన్ని నెలలుగా ఆస్పత్రి అద్దె చెల్లించకుండా ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని లీగల్ నోటీస్ ఇచ్చినా స్పందన లేక అద్దె బకాయిలు పెరిగిపోవడంతో రెవెన్యూ అధికారులతో ఆస్పత్రిలో పంచనామా నిర్వహించి పరికరాలతో సహా ఆస్పత్రిని సీజ్ చేసినట్లు స్టార్స్ స్పెషల్ ఆఫీసర్ రామరాజు తెలిపారు.మొత్తం 26 నెలలకు గాను 11 లక్షల అద్దె,తో పాటు 7 లక్షల విలువ గల రెండు చెక్కులు బౌన్స్ అయ్యాయని రామరాజు తెలిపారు. సంబంధిత యాజమాన్యంకు మరల నోటీసులు అందిస్తామని దీనికి స్పందించకపోతే అందులో ఉన్న సామాగ్రిని వేలంపాట వేయడం జరుగుతుందని తెలిపారు.

## తాగుబోతు వీరంగం.. బస్సు అద్దాలు ధ్వంసం..

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని బంగారుపేటవద్ద కర్నూలు డిపో–1నుండి వెళ్తున్న ఆర్టీసి బస్సుపై కల్లూరుకు చెందిన బాలు అనే తాగుబోతు వీరంగం సృష్టించి బస్సు అద్దాలు ధ్వంసం చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. టుటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలు 1డిపో నుండి నంద్యాల వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సును బాలు మొదటగా ఆపి రాళ్లతో బస్సు అద్దాలు పగలగొట్టాడు. వెంటనే స్పందించిన డ్రైవర్ బాలును పట్టుకుని టుటౌన్ పోలీసులకు అప్పగించారు. దాదాపు రూ.40వేలు విలువ చేసే బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయని డ్రైవర్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేయడంతో ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాలును అదుపులోకి తీసుకున్నట్లు టుటౌన్ పోలీసులు తెలిపారు.

## ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి చొరవతో మానసిక వికలాంగురాలికి పెన్షన్ మంజూరు



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి చొరవతో మానసిక వికలాంగురాలైన తమ్మడపల్లె జయశ్రీకి పెన్షన్ మంజూరు అయ్యిందని టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కన్నమడకల గ్రామానికి చెందిన తమ్మరాజుపల్లె బాలకృష్ణ కుమార్తె జయశ్రీ పుట్టుకతోనే మానసిక వికలాంగురాలు కావడంతో 17-5-2025న కర్నూలు పట్టణంలో సిఎం చంద్రబాబునాయుడు నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే సహాయంతో ముఖ్యమంత్రికి దరఖాస్తు చేయడం జరిగిందని దరఖాస్తును పరిశీలించి ఆగస్టు నెలలో పెన్షన్ రూ.6వేలు మంజూరు చేయబడిందని అన్నారు. ఈ సందర్భంగా శనివారం పెన్షన్‌ను అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది వున్నారు.

## కస్తూరిబా పాఠశాల తనిఖీ



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పుచ్చకాయలపల్లె గ్రామంలో ఉన్న కస్తూరిబా పాఠశాలను ఎంఈవో -1 రఘురామిరెడ్డి, ఎంఈవో-2 ప్రతాప్‌రెడ్డి, ఆల్ ల్యాబ్ కోఆర్డినేటర్ దస్తగిరిరెడ్డిలు శనివారం సందర్శించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, సిలబస్, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల వైయక్తిక అభ్యసన పెంపొందించడానికి ఏర్పాటు చేసిన పాల్ లాబ్‌ను పరిశీలించారు. ఇందు కోసం ఈ పాఠశాలకు విద్యార్థులకు 30 ట్యాబ్‌లు ప్రభుత్వం పంపిణీ చేసిందని అన్నారు. ఈ ట్యాబ్‌ల ద్వారా విద్యార్థులు ఒక్కోక్క అధ్యాయాన్ని పూర్తి చేసుకుంటూ వెళ్ళడం వల్ల కనీస విద్యాసామర్థ్యాలు మెరుగుపడుతున్నాయని అన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ కళాశాల గదుల నిర్మాణాలను పరిశీలించారు. వీరి వెంట పాఠశాల ప్రత్యేక అధికారి అంజనమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగస్థల నాటకానికి విశేష సేవలందించిన బళ్లారా రాఘవాచార్య




రంగస్థల నటులు బళ్లారి రాఘవాచార్యకు నివాళులర్పిస్తున్న డీఆర్వో రామునాయక్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రంగస్థలం నాటకానికి బళ్ళారి రాఘవాచార్య విశేష సేవలు అందించారని డీఆర్వో రామునాయక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల కలెక్టరేట్‌లో బళ్లారి రాఘవాచార్య జయంతి సందర్భంగా డీఆర్వో రామునాయక్, జిల్లా అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డీఆర్వో రామునాయక్ మాట్లాడుతూ తాడిపత్రి ఆచార్య అని పేరొందిన రాఘవాచార్య రంగస్థలం నాటకంలో వైవిధ్యమైన పాత్రలు ధరించి పరిణితి చెందిన కళాకారుడుగా గుర్తింపు పొందారన్నారు. తొలితరం కళామతల్లి ముద్దుబిడ్డగా నేటితరం నటీనటులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. రాయలసీమలో జన్మించిన రాఘవాచార్య రంగస్థలంలో తన నటనతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గాంధీజీతో పాటు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌లతో నటనతో శభాష్ అనిపించుకున్న నటులను తెలిపారు. తెలుగు నాటకాలతో పాటు ఆంగ్లము, కన్నడ భాషలలో సైతం నాటకాలను ప్రదర్శించారని తెలిపారు. నాటక ప్రదర్శనలో భాగంగా ఇంగ్లాడ్‌లో పర్యటించిన రాఘవాఆర్య నాటక ప్రదర్శనలు చూసి బెర్నాడ్ షా మెచ్చుకున్నారన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు అమలు సాధ్యం



పింఛన్ దారులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. శనివారం ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని వితంతులకు మంజూరైన పింఛనులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు నూతనంగా 612 వితంతు పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. కొత్త పింఛన్దారులకు భోజనం పెట్టి మరి ఆ సొమ్మును ఇచ్చే విధానాన్ని తన తండ్రి వద్ద నుంచి నేర్చుకున్నానని.. ఇలాంటి వృద్ధుల్లోనే తన తల్లిదండ్రులను చూసుకుం టున్నానన్నారు. భూమా కుటుంబం ప్రజల కష్టసుఖాల్లో ఎల్లకాలం తోడుగా ఉంటుందన్నారు. అనంతరం నియోజకవర్గంలోని నూతన వితంతు పింఛన్దారులందరికీ ఎమ్మెల్యే సొంత నిధుల తో అన్నదానం నిర్వహించి అన్నం వడ్డించి వారితో పాటు భోజనం చేసి పింఛన్లను అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు నూర్జహాన్, ఉమామహేశ్వరరావు, సావిత్రి, రాజేంద్రప్ర సాద్, భాగ్యలక్ష్మి, శర్మ , కౌన్సిలర్ హుస్సేన్ బాషా, టిడిపి మండల కన్వీనర్లు శీలం హరి కుమా ర్ రెడ్డి, సిద్ధిసత్యం, శ్రీకాంత్ రెడ్డి, లాయర్ నరసింహారెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షు లు అన్సర్ భాష,నాయకులుబొమ్మిరెడ్డి, మాధవరెడ్డి, నన్నే బాయ్ గారి జిలానిలు పాల్గొన్నారు.

# చెల్లి,తల్లికి న్యాయం చేయలేని దుర్మార్గుడు..జగన్ : ఎమ్మెల్యే గిత్త

- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఫ్రీ బస్సు
- రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని వైసీపీ
- రైతాంగమును అన్ని విధాల ఆదుకుంటాం
- రైతులకు అన్నదాత సుఖీభవ చెక్కు పంపిణీ
- రాష్ట్రంలో త్రీబుల్ ఇంజన్ సర్కారు పాలన
- అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** సొంత చెల్లి..తల్లికి న్యాయం చేయాలని దుర్మార్గుడు ఎవరైనా ఉన్నారంటే అది వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు రాష్ట్రంలో ఉంటూ విషం చిమ్ముతూ అందరి తరపున తప్పుడు ప్రచారాలు మొదలు పెట్టాడని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య విమర్శించారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 36,734 మంది రైతుల కుటుంబాలకు రూ. 25.14 కోట్లు అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీళ్లు నిల్వ ఉండేది కేవలం వైసీపీ పార్టీ నాయకులు స్వార్థ రాజకీయ లంచాల కోసం ఆదాయం పెంచుకునేందుకు ఉన్న బండ్ ను తొలగించి ఈరోజు నీళ్లు నిలబడకుండా చేసిన పాపాలు వైసీపీ పార్టీ నాయకులకే చెల్లుతుందని ఆయన అన్నారు .గత వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి తో పాటు, పేదలు, రైతులు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వ సహాయం రైతుల భవిష్యత్తుకు బలమైన బాటలు వేస్తుందన్నారు.రైతుల సంక్షేమానికి అనేక మంది నాయకులు మాటలకే పరిమితమవుతుంటే, ఈ ప్రభుత్వం మాటలకు కట్టుబడి, చేతుల్లో మార్పు చూపుతోందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా పంటల సాగుకు, ఎరువులు, విత్తనాలు, సాగునీరు, నూతన సాంకేతికత వంటి అంశాల్లో ప్రభుత్వం విస్తృతంగా సహకరిస్తోందని తెలిపారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో అవిశ్రాంతంగా కృషి చేస్తుందని తెలిపారు.రైతు లేనిదే రాజ్యం లేదు రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. రైతులకు పెట్టుబడి సాయం కింద తొలివిడతగా ఒక్కొక్క రైతుకు రూ.7,000 సాయం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కూడా అమలు చేయనున్నామన్నారు .ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించారు. వైసీపీ నేతలు బినామీ పేరులతో ట్రాక్టర్లు, జేసీబీ లు కొనుగోలు చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. రైతులకు సరిపడ ఎరువులు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. జూలై లోనే సాగునీటి ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు విడుదల చేసిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదేనన్నారు అనంతరం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మొదటి విడత సంబందించిన రూ. 25 కోట్ల14 లక్షలు మెగా చెక్కును రైతులకు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి సబిహా పర్వీన్, ఆర్డీఓ నాగజ్యోతి, వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి,యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాద్ రెడ్డి, ఏడీఏ గిరీష్, తహసీల్దార్ శ్రీనివాసులు, శివరాముడు, చంద్రశేఖర్ నాయక్, సుభద్రమ్మ, ఉమా రాణి, మున్సిపల్ కౌన్సిలర్లు జాకీర్ హుసేన్, భాస్కర్ రెడ్డి, కేసి కాలువ డీసి చైర్మన్ పరమేశ్వర రెడ్డి,సహకార పరపతి సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మూర్తు జావలి, వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, మండల వ్యవసాయ అధికారులు షేక్షావలి, కృష్ణా రెడ్డి, పణిశ్వర్ రెడ్డి, టీడీపీ నాయకులు కాతా రమేష్ రెడ్డి, మద్దూరు హరిసర్వోత్తమ్మ రెడ్డి, నారపు రెడ్డి, లింగస్వామి గౌడ్, బిజెపి నాయకులు చల్లా దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన ప్యాపిలి విద్యార్థినీ షేక్ కౌసర్



**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్యాపిలి జడ్పి బాలికల హైస్కూల్ నందు విద్యను అభ్యసించి, 2024-2025 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 565 మార్కులు సాధించి, పేద కుటుంబానికి చెందిన షేక్ కౌసర్ త్రిబుల్ ఐటి నందు సీటు సాధించింది. విద్యార్థినీ షేక్ కౌసర్ శ్రమకు ఫలితమే మూడవ దశలో జరిగిన త్రిబుల్ ఐటికి జరిగిన ఇంటర్వ్యూలో శ్రీకాకుళం క్యాంపస్‌లో ట్రిబుల్ ఐటి సీటు పొందింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాధనోపాధ్యాయురాలు సరళాదేవి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ షేక్ కౌసర్‌ను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. బాలికల పాఠశాల నుండి ఇప్పటి వరకు మొత్తం ముగ్గురు విద్యార్థినీలు త్రిబుల్ ఐటిలో సీటు సాధించడం ఆనందం కలిగించిందని ప్యాపిలి మండల విద్యాధికారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అమ్మపాలు అమృతం

**- కర్నూలు కిమ్స్ కడల్స్‌లో తల్లిపాల వారోత్సవాలు**




మాట్లాడుతున్న వైద్యులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అమ్మపాలు అమృతంతో సమానమని కిమ్స్ కడల్స్ హాస్పిటల్ నియోనాటాలజిస్ట్ డా. హెచ్.ఏ నవీద్, అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని నగరంలోని కిమ్స్ కడల్స్ హాస్పిటల్‌లో తల్లిపాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కొత్తగా తల్లులైన వారు, గర్భిణులతో పాటు డాక్టర్ సుధాకర్, డా.కె రఫీక్ అహ్మద్, డా. గోవర్ధన్ రెడ్డి, డా. భారతి, డా. ఫణిభూషన్, డా. సుష్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని సూచించారు. గర్భిణిగా ఉన్నప్పటి నుంచే తల్లిపాలు ఇవ్వడంపై మెళకువలు నేర్చుకోవాలన్నారు.

## జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం ప్రారంభం



మేనేజర్ ఆదినారాయణను సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాలో నూతనంగా నిర్మించిన జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంను రాష్ట్ర మిషన్ మేనేజర్ ఆదినారాయణ ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆయనను సన్మానించారు. అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వివిధ పథకాల లక్ష్యాలపై సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అడ్మినిస్రేటివ్ ఆఫీసర్ ఆసిఫ్ బాషా, టెక్నికల్ నిపుణులు సమీన, సిటి మిషన్ మేనేజర్ శోభ, మెప్మా సిబ్బంది, టిఎల్ఎఫ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దల పట్ల గౌరవం, బాధ్యతతో మెలగాలి

**-డాక్టర్ రామకృష్ణారెడ్డి**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నేటి యువత పెద్దల పట్ల గౌరవం, బాధ్యతలో మెలగాలని రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం రామకృష్ణా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నోడల్ అధికారి ఎం శ్రావణికుమారి నిర్వహణలో డీన్ ఆఫ్ అకడమిక్స్ ప్రగతి ఆధ్వర్యంలో సమాజ సేవ, సామాజిక బాధ్యతపై అవగాహనలో భాగంగా స్నేహా వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి తరం యువతీ, యువకులు పెద్దల పట్ల గౌరవంతో పాటు ప్రేమ, కరుణ, సానుభూతి, శ్రద్ధ కలిగి ఉండాలని, అప్పుడే సేవ చేసే సమయంలో ప్రతి ఒక్కరితో హృదయ పూర్వకంగా గడపగలమని అన్నారు. అనంతరం స్నేహా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బ్రెడ్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణా విద్యాసంస్థల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, డీన్ ప్రగతి, నోడల్ అధికారి శ్రావణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.




స్నేహా వృద్ధశ్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు


## కలశాలకు గ్రామోత్సవం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఇంజేడు గ్రామంలో వెలసిన కోనేటి లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారి దేవాలయ రాజగోపుర నిర్మాణం అనంతరం కలశ ప్రతిష్ట కార్యక్రమాన్ని గత రెండు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు ప్రాతఃకాల పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రతిష్ట కలశాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ఉత్సవ పల్లకి ఏర్పాటు చేసి సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఆదివారం ఉదయం 11.20 గంటలకు సింహ లఘ్నం నందు కుంభాభిషేకం, శిఖర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలను తిలకించడానికి పరిసర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలి వచ్చారు.



## అన్నదాత సుఖీభవ రైతులకు వరం -ఏఓ హేమలత

**- 7257 మంది రైతులకు రూ.4.94 కోట్లు విడుదల**




అన్నదాత సుఖీభవ చెక్కులను రైతులకు అందజేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రైతులు వ్యవసాయం చేసేందుకు పంట సాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాలు రైతులకు వరంలాంటివని మండల వ్యవసాయాధికారి హేమలత, మండల ప్రత్యేకాధికారి తులసీదేవి, తహాశీల్దార్ రత్నరాధిక, ఎంపిడిఓ ఉమ్మర్‌లు అన్నారు. శనివారం ఎంపిడిఓ కార్యాలయం నందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులను రైతులకు మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి రైతులకు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ మొదటి విడత నిధులను రైతులకు ఖతాల్లోకి జమచేడం హర్షనీయమని అన్నారు. నియోజకవర్గంలో 25018 మంది రైతులు ఉండగా 17.19 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆత్మకూరు మండలంలో 7257 మంది రైతులకు గాను రూ.4.94 కోట్లను వారి ఖతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయాధికారిత రాష్ట్రం కావడంతో రైతులు పక్షాన కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నిలిచి పంట సాయం కింద రైతులకు ఆర్థిక బలోపేతాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయానికి పెద్దపీఠ వేసి రైతులకు అండగా నిలిచి ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. మరెన్నో సంక్షేమ పథకాల ద్వారా రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం కూటమి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుపాలమ్మ, శ్రీశైలం దేవస్థానం మాజి చైర్మన్‌త శివరామిరెడ్డి, మాజి మార్కెట్‌యార్డు చైర్మన్ తిరుపమయ్య, టిడిపి మండల అధ్యక్షులు రవీంద్ర బాబు, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం బాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి పాలాభిషేకం



**పాములపాడు మేజర్ న్యూస్ :** రైతులతో కలిసి పాలాభిషేకం చేసిన ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు పాములపాడు మండల కేంద్రంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి చిత్రపటానికి రైతుల తో కలిసి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మధు కృష్ణ ఆఫీస్ ఖాన్, బషీర్, మొహిద్దీన్, బండ్ల శేఖర్, రామకృష్ణ, ఉస్మాన్, ఖాసిం, నరేష్, రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# దొరల సత్రం కాంప్లెక్స్‌ల పై హైకోర్టు స్టే

**– పనులు నిలిపివేయాలంటూ హైకోర్టు ఉత్తర్వులు**

**– నోటీసులు అందజేసిన పంచాయితీ అధికారులు**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో ఉన్న దొరల సత్రం కాంప్లెక్స్‌ల నిర్మాణ పనులపై హైకోర్టు స్టే విధించినట్లు పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. దొర్ల సత్రం ముందు అక్రమంగా నిర్మాణపనులను చేపడుతున్నట్లు దొర్ల వంశీకులైన మురళీకృష్ణంరాజ్‌దొర వారి అనుచరవర్గం ప్రభాకర్, విశ్వనాథ్‌రెడ్డి, ఇల్లూరి శ్రీనివాసులశెట్టి హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. దీనితో హైకోర్టు



**నోటీసును అందజేస్తున్న పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్**

వారికి అనుకూలంగా పనులు నిలపాలంటూ స్టేను పంచాయితీ అధికారులకు ఉత్తర్వులు జారీచేశారు. దీనితో శుక్రవారం పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్‌తోపాటు సిబ్బంది కాంప్లెక్స్‌ను నిర్మించేవారికి నోటీసులను అందజేశారు. నిర్మాణ పనులు ఇప్పటికి ఆపివేయాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని చెప్పడం జరిగింది. ఏదైనా విషయం ఉంటే కోర్టును ఆశ్రయించి కాంప్లెక్స్ పనులను కోర్టు ఆదేశాల ప్రకారంగా పనులు చేసుకోవాలని ఇప్పటికి ఈ పనులును నిలిపివేయాలని పంచాయితీ కార్యదర్శి ఆదేశించారు. అయితే దొర్ల సత్రం దొరల కుటుంబీకులకు సంబంధించిన ఉమ్మడి ఆస్తి అని మురళీకృష్ణంరాజ్‌దొర అలాగే ప్రభాకర్, కురువ విశ్వనాథ్‌రెడ్డి తమ ఇంటికి రాకపోకలకు అడ్డగా ఉందని ఇల్లూరి శ్రీనివాసయ్యశెట్టితోపాటు నలుగురు కలిసి హైకోర్టులో అప్పీలు చేయడంతో హైకోర్టు ఆ కాంప్లెక్స్ నిర్మాణంపై స్టే విధించినట్లు మురళీకృష్ణంరాజ్‌దొర తెలిపారు.

# రైతుల ఖాతాలలో పెట్టుబడిసాయం జమ

**– జిల్లా టిడిపి నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు**



**పిఎం కిసాన్ ప్రోగ్రాంను వీక్షిస్తున్న బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పట్టాదారులు మాత్రమే 10,785 మంది రైతులకు మొదటి విడతగా రూ.7.55 కోట్లు లబ్ది పొందడం జరిగిందని జిల్లా టిడిపి నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు అన్నారు. ఇంకా డీ పట్టాదారులకు, ఇనాము భూములకు, కౌలు కార్డుదారులకు అతిత్వరలోనే అన్నదాత సుఖీభవ నగదు జమ అవుతుందని తెలిపారు. మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామంలోని రైతుసేవా కేంద్రంలో టెలివిజన్ ద్వారా అన్నదాత సుఖీభవ–పిఎం కిసాన్ పథకం యొక్క నగదు విడుదల కార్యక్రమాన్ని రైతులతో కలిసి శనివారం వీక్షించడం జరిగిందని బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు తెలిపారు. రామళ్ళకోట గ్రామములోని 528 రైతులకు గాను 36.96లక్షల పెట్టుబడి సాయం లబ్ది పొందడం జరిగిందని, కూటమి ప్రభుత్వం రైతుల పట్ల ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 1వ తేదిన వితంతువులకు నూతన పింఛన్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈనెల ఆగష్టు 15వ తేదిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని వ్యవసాయ సహకార కో ఆపరేటివ్ సొసైటీలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామళ్ళకోట గ్రామ సర్పంచ్ నిర్మల, టిడిపి మండలం కన్వీనర్ టి.బలరాంగౌడ్, వ్యవసాయశాఖ అధికారి అక్బర్‌భాషా, కో ఆపరేటివ్ సొసైటీ మెంబర్ కోదండపాణి, రామళ్ళకోట గ్రామ టిడిపి నాయకులు రామకృష్ణఆచారి, రామస్వామి, బజారు, చిన్నగోపాల్‌గౌడ్, రాఘవేంద్రగౌడ్, గ్రామ టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# దొర్నిపాడు సొసైటీ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం




**అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, సహకార సంఘం సిబ్బంది**

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ, పి.ఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం మండల కేంద్రమైన సహకార సంఘం నందు సహకార సంఘం సిబ్బంది , టీడీపీ నాయకులు రైతులతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు, డిస్టిబ్యూటర్ కమిటీ వైస్ ఛైర్మెన్ లింగూట్ల వెంకటనాయుడు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నదాత సుఖీభవ పథకం ద్వార నియోజకవర్గం మొత్తం 42,981మంది రైతులకు లబ్ది చూకూరిందని ఆయన అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా సూపర్‌సిక్స్ హామి అమలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్‌సిక్స్ పథకాలలో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ, పి.ఎం కిసాన్ కార్యక్రమమని మొదటి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 5000వేలు, కేంద్ర ప్రభుత్వం 2000వేలు కలిపి మొత్తం 7000వేలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకం కూడా అమలు చేసి తీరుతామని ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 80శాతం పూర్తి చేశామని మిగిలిన వాటిని పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్‌కో మేనేజర్ మధుబాబు, ఇఫ్‌కో డెవలప్‌మెంట్ అధికారి కేదార్ నరసింహ, క్రిబ్‌కో దుర్గా ప్రసాద్, ఫ్యాక్ట్ దుర్గా ప్రసాద్, గుజరాత్ ఫర్టిలైజర్స్ దేవకిషన్, సహకార సంఘం సి.ఈ.ఒ హర్షవర్ధన్, డి.సి.సి.బి బ్యాంకు సూపర్‌వైజర్ ప్రతాప్ రెడ్డి, సహకార సంఘం సిబ్బంది చిన్నయ్య, నరసింహ, టీడీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్.ఐ గోపాల్**

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** సి.ఐ మద్దినేని రమేష్ బాబు ఉత్తర్వుల మేరకు కొలిమిగుండ్ల ఎస్.ఐ గోపాల్ కొలిమిగుండ్ల మండలంలోని పోక్సో కేసులలో ఉన్న రౌడీషీటర్లకు పోలీసు స్టేషన్ వద్ద కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రౌడీలు ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించాలని ఎటువంటి అల్లర్లకు పాల్పకూడదని హెచ్చరించారు. అల్లర్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి



**గడివేముల. మేజర్ న్యూస్ :** స్తంభం మీద పడి ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుం ది. మృతుని బంధువు తెలిపిన వివరాల మేరకు. గడివేముల మండ లంలోని సోమపురం గ్రామ సమీపంలో కొత్తగా నిర్మాణం అవుతు న్న 220 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల సమీపంలో జార?ండ్ రాష్ట్రం, చాత్ర జిల్లా, బెల్ గడ గ్రామానికి చెందిన విజయ్ (30) పనుల నిమిత్తం వచ్చారు. శనివారం రోడ్డుకు పక్కన స్తంభాలు పాతు తుండగా. ఒక స్తంభానికి సపోర్టింగ్ స్తంభం కోసం గుంతలు తీసి నిలబెట్టారు. దానికి కప్పి ఉంచేందుకు మట్టిని జెసిబి సహాయంతో దొబ్బుతుండగా పక్కనే ఉన్న సపోర్టింగ్ స్తంభం విరిగి విజయ్ మీద పడడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడని బంధువులు తెలిపారు. మృతునికి ముగ్గురు సంతానం. విషయం తెలుసుకున్న గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి అక్కడికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు కేసు నమోదు చేసుకొని

# రైతన్నల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**సమావేశంలో పాల్గొన్న నాయకులు అధికారులు**

**హొళగుంద, మేజర్ న్యూస్ :** రైతన్నల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కూటమి నాయకులు అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో జరిగిన అన్నదాత సుఖీభవ పీఎ కిషన్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి కూటమి నాయకులు హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు మొదటి విడతగా ఆర్థిక సహాయం అందిస్తున్న వీడియో ద్వారా ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ మాట్లాడుతూ మండలంలో 8280 మంది రైతులకు రూ.5 కోట్ల 63 లక్షలు పీఎం కిసాన్ కింద రూ 2000, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 5000 మొత్తం రూ.7000 రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రెండో విడత అక్టోబర్ నెలలో, మూడో విడత వచ్చే ఏడాది జనవరిలో రైతులకు ప్రభుత్వం అందించడం జరుగుతుందని చెప్పారు.కార్యక్రమంలో కూటమి నాయకులు తిప్పయ్య, వీరన్న గౌడ్, చిన్న హ్యాట శేషగిరి, ఎర్రి స్వామి, బసవ,వెంకటేష్, జాకీర్, సుభాన్, మోయిన్,చిదానంద, ఉల్లిగన్న, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టం కేసులోని నిందితులకు కౌన్సిలింగ్



**నిందితులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ హనుమంతు నాయక్**

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** బాలికలపై అత్యాచారం కేసులో ఫోక్సో చట్టం కింద కేసుల్లో ఉన్న నిందితులకు కోవెలకుంట్ల సీఐ హనుమంతు నాయక్ శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలికలపై అత్యాచారానికి పాల్పడిన, బెదిరింపులకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఎవరైనా బాధితులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి సమాచారం అందించాలని అన్నారు. ఫోక్సో చట్టం నిందితులు నేరాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# పనుల్లో నాణ్యత పాటించాలి



**పనులను పరిశీలిస్తున్న డైరెక్టర్ విశ్వనాథ్ రెడ్డి, అధికారులు**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని తద్వారా ఎక్కువ కాలం మన్నిక వస్తుందని సెంట్రల్ ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల మండలంలోని కానాల, గోస్పాడు మండలంలోని ఎం.క్రిష్ణాపురం గ్రామాల్లో ఎంపీ, లోక్‌సభ డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి ఎంపీ నిధుల ద్వారా చేపట్టిన పనుల్లో నాణ్యతలో లోపాలు లేకుండా పరిశీలించినట్లు ఆయన తెలిపారు. సిమెంట్ రోడ్లు, తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను విశ్వనాథ రెడ్డి, పిఆర్ ఇంజనీర్ నరేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ మురళీనాయక్, పంచాయతీ కార్యదర్శి, ఏఈ రమ్య, అజయ్, తదితరులతో కలిసి పనులు పరిశీలించారు. పలు సూచనలు ఇచ్చారు.

# మూక్కు బడిగా సర్వసభ్య సమావేశం




**గడివేముల. మేజర్ న్యూస్ :** ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కు బడిగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాలలోని సమస్యలు, అభివృద్ధిపై చర్చ జరిపేందుకు అవకాశం ఉన్న తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల అధ్యక్షురాలు నాగమద్దమ్మ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. మండలంలోని 16 మంది సర్పంచులు మరియు 12 మంది ఎంపీటీసీలు ఉన్నారు. ఈ సమావేశానికి కొంతమంది సర్పంచులు, ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. కొంతమంది గై హాజరయ్యారు, ఈ సర్వసభ్య సమావేశంలో పలు శాఖలకు చెందిన అధికారులు గ్రామంలోని అభివృద్ధి చేసిన పనులను చదివి వినిపించారు. ఈ సమావేశంలో సింగల్ విండో అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, జడ్పిటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి మండల కేంద్రమైన గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు దాదాపు 400 మంది కి తల్లికి వందనం డబ్బులను తల్లుల అకౌంట్లో జమ కాలేదని త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని మండల విద్యాశాఖ అధికారి సుబ్బరామిరెడ్డిని మండల సర్వసభ్య సమావేశంలో ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. సభ్యులు ఎవరు గ్రామంలో నిలుకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకురాకపోవడంతో సర్వసభ్య సమావేశం గంటలోనే ముగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవ గుప్తా, తాసిల్దార్ వెంకటరమణ, జడ్పిటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# వడ్డెమాన్ జడ్పీ పాఠశాలకు రెండు కంప్యూటర్ల వితరణ..!



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం రెండు కంప్యూటర్లను మరియు కుట్టు మిషను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జుబేదా మరియు ఇంచార్జ్ ఉపాధ్యాయుడు అల్లి హుస్సేన్ కి ఇటీవల బదిలీపై వెళ్లిన గణిత ఉపాధ్యాయుడు డి . ఈశ్వరయ్య అందజేశారు.రెండు కంప్యూటర్లు , కుట్టు మిషన్ దుస్తులు మరియు కుట్టుకు అవసరమైన వస్తువులను అందచేయుటకు సహకరించిన నందికొట్కూరు కోట ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు డి . ఈశ్వరయ్యను పగిడ్యాల మండల ఎంఈఓ సుభాన్ మరియు నందికొట్కూరు మండలం ఎంఈఓ రామిరెడ్డి లు అభినందించి ఆయనను పూలమాల వేసి సన్మానించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో నందికొట్కూరు ఎం. ఈ. ఓ రామిరెడ్డి మాట్లాడుతూ దాతలు కుట్టు మిషన్ ,కంప్యూటర్లు వస్తువులు పాఠశాలకు వితరణ చేయడానికి తోడ్పాటు అందించిన గణిత ఉపాధ్యాయుడి సేవలు అభినందనీయమని, వీటిని విద్యార్థులు చక్కగా వినియోగించుకొని అభివృద్ధిని సాధించాలని కోరారు. అనంతరం పగిడ్యాల ఎం. ఈ. ఓ సుభాన్ మాట్లాడుతూ దాతల సేవలు ఎనలేనివని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాఠశాలకు రెండు కంప్యూటర్లను మరియు కుట్టు మిషను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జుబేదా మరియు ఇంచార్జ్ ఉపాధ్యాయుడు అల్లి హుస్సేన్ కి అందజేశారు. అనంతరం ఇటీవల బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు రఫీ అహ్మద్ మరియు ఈశ్వరయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తన వంతు సహాయంగా 10,000 రూపాయలు విరాళం ప్రకటించారు. గత సంవత్సరము పబ్లిక్ పరీక్షలు అత్యధిక మార్కులు సాధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ప్రవేశం పొందిన చిరంజీవి జస్వంత్ కు గణిత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య రూ.516 లను ప్రోత్సాహ బహుమతి ని తల్లిదండ్రులకు అందజేశాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు సి.పి.ఎం. నాయకులు జే.ఎన్. శేషయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అహమ్మద్ హుస్సేన్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ పోచ నాగిరెడ్డి , పాఠశాల కమిటీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎంసిలో ర్యాగింగ్ లేదు

## – వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ



**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు కెఎంసి కళాశాల, హాస్టళ్లలో ర్యాగింగ్ అంశం అనే ప్రసక్తే లేదని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ అన్నారు. శనివారం వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ అంశంపై యాంటీ ర్యాగింగ్ కమిటీ వైద్య విద్యార్థులతో విచారణ జరిపి లిఖిత పూర్వక సమాధానాలు తీసుకున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారన్నారు. ఈ సమయంలో ఉత్సవాల అంశాన్ని ర్యాగింగ్ పేరుతో ప్రచారం చేయడం విద్యార్థులకు నష్టమని అన్నారు. వైద్య హాస్టల్‌లో ప్రతి ఏడాది స్వచ్ఛందంగా విద్యార్థులు జరుపుకునే ఉత్సవాలలో కూడా కొత్తగా వచ్చిన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతర్గతంగా జరిగిన అంశాలకు ర్యాంగింగ్‌కు ముడిపెట్టడం సమంజసం కాద ని, సమస్యను నేరుగా తన దృష్టికి తీసుకొస్తే పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రైతులకు అండగా అన్నదాత సుఖీభవ పథకం



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు చేయూతనిస్తూ అండగా నిలుస్తుందని కెడిసిసి బ్యాంక్ సిఈఓ పి. రామాంజనేయులు పేర్కొన్నారు. శనివారం కల్లూరు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 2025–26 మొదటి విడత కింద రూ.7వేలు ఇస్తుందన్నారు. ప్రతి రైతు కుటుంబానికి 3 విడతలుగా రూ.20వేలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి టి వెంకటకృష్ణ, కల్లూరు సింగిల్‌విండో చైర్మన్ పర్ల శేఖర్, కల్లూరు ప్రాథమిక సహకార సంఘం సిఈఓ పుల్లయ్య, డైరెక్టర్లు కాంతమోహన్‌రెడ్డి, గొల్ల లక్ష్మన్న యాదవ్, రైతులు పాల్గొన్నారు.

# తల్లిపాల పోస్టర్లు ఆవిష్కరణ



**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు మండలం నన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం తల్లిపాల పోస్టర్లను ఆవిష్కరించినట్లు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువుకు తల్లిపాలు ఇవ్వడంతో శిశువులకే కాదు తల్లులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కేలరీలు ఖర్చు అవుతాయని, గర్భాధారణ సమయంలో బరువు తగ్గడానికి సహాయపడుతుందన్నారు. రొమ్ము అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని రక్తస్రావం ప్రమాదం తగ్గి తల్లి త్వరగా కోలుకుంటుందన్నారు. శిశువుకు పాలిచ్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. పాలిచ్చే సమయంలో కాఫీ, టీ, కూల్‌డ్రింక్స్ తీసుకోకూడదని ఇవి బిడ్డ శారీరక మానసికలపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, రాధా మోహన్, స్టాఫ్ నర్స్ సౌజన్య, ఉమారాణి, శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# తల్లిపాలపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి

## వెల్దుర్తి ఐసిడిఎస్ సిడిపిఓ లుక్

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** తల్లిపాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, డబ్బా పాల కంటే.....తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని, అనారోగ్యాలకు గురికాకుండా రక్షణ కల్పిస్తుందని వెల్దుర్తి ఐసిడిఎస్ సిడిపిఓ లుక్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా శనివారం వెల్దుర్తి ప్రాజెక్ట్ పరిధిలోని చెరుకులపాడు గ్రామంలో సిడిపిఓ లుక్, సూపర్‌వైజర్ పద్మావతిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లుక్ మాట్లాడుతూ తల్లిపాల ఆరోగ్యకరమైన మురుపాలు వెంటనే ఇవ్వాలని, బిడ్డ పట్టిన గంటలోపల తల్లిపాలు ఇవ్వాలని, బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా అని, బిడ్డ తల్లిపాలు తాగడం వల్ల త్వరగా గర్భం దాల్చరని, బాలింతలకు, గర్భవతులకు తెలియజేశారు. పంచాయితీ కార్యదర్శి గురు మూర్తి, మహిళా పోలీసు రేణుక, వెల్ఫేర్ అధి కారి పురుషోత్తం, అంగన్‌వాడి టీచర్లు నిర్మ ల, సుమలత, అనంతమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ లుక్

# 5వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

## 19 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో

## కర్నూలు లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలో ఆగస్టు 8, 9వ తేదీలలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు నెల 5 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల కు శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ స్వామి వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా స్థాయి 19 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, కార్యదర్శిరామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ డైరెక్టర్ జి.రామన్న తెలిపారు.ఆగస్టు నెల 4 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9010451585 ఫోన్ నంబర్ ను సంప్రదించాలన్నారు.

# 4వ తేదీన ముచ్చిగేరి గ్రామంలో

# శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహప్రతిష్ఠాపన

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా. మంత్రాలయం నియోజక వర్గం. పెద్దకడుబూరు మండల పరిధిలోని ముచ్చిగేరి గ్రామంలో ఈనెల 4వతేదిన శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహప్రతిష్ఠాపన గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరుగు తాయని గ్రామ పెద్దలు శనివారం విలేకరులకు తెలిపారు. అలాగే శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహప్రతిష్ఠాపన చేసేందుకు పలువురు ప్రముఖులు రానున్నారని వారు తెలిపారు. అలాగే 3వతేదిన వాల్మీకి మహర్షి విగ్రహప్రతిష్ఠాపన చేసేందుకు ముందుగా విగ్రహాన్ని శుద్ధి చేసి ఆతరువాత ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.4వతేదిన సోమవారం ఉదయం 11.45గంటలకు శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతి ష్ఠాపన కార్యక్రమం జరుగుతుందని వారు తెలియ జేస్తారని వారు చెప్పారు. ఈ విగ్రహప్రతిష్ఠాపన కార్యక్ర మానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి వాల్మీకీలు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు.

# పింఛన్‌తో లబ్దిదారులకు ఆర్థిక భరోసా

## – టిడిపి నాయకులు వై.లక్ష్మినారాయణయాదవ్



**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అందించే ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ లబ్దిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని చంద్రపల్లె టిడిపి నాయకులు వై. లక్ష్మినారాయణయాదవ్ అన్నారు. చంద్రపల్లె గ్రామంలో శనివారం నూతనంగా మంజూరైన నాలుగు వితంతు పింఛన్లను అర్హులకు అందజేశారు. అనంతరం లబ్దిదారులు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్యాపిలి మండల బీజేపి అధ్యక్షులు బి.దామోదర్‌నాయుడు, వై.సందీప్, బి.రామ్మోహన్, బి.వెంకటరాముడు, ఈ.సుధాకర్‌గౌడ్, ఈ.సురేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తైక్వాండోలో కర్నూలుకు పతకాలు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విజయవాడలోని చెన్నుపాటి రామకోట స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ తైక్వాండో పోటీలలో కర్నూలుకు చెందిన 11మంది క్రీడాకారులు రజిత, కాంస్య పతకాలను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం షరీన్ నగర్‌లోని వెంకట్ తైక్వాండో అకాడమీలో పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి శ్రీనివాసులు అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైక్వాండో శిక్షకుడు బి వెంకటేష్ ఇస్తున్న మెళకువల ఆధారంగా మన జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ఇలాంటి జాతీయ స్థాయి ఓపెన్ పోటీలలో చక్కటి నైపుణ్యం ప్రదర్శిస్తూ పతకాలు సాధించడం అభినందనీయమని, పతకాలు సాధించే క్రీడాకారులకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. వీరు పతకాలు సాధించడానికి శిక్షణ ఇచ్చిన బి వెంకటేష్‌ను ఆయన అభినందించారు.

# ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రమణ, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్ యాదవ్‌లు డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు–ఎన్‌ఎస్‌యుఐ ఆధ్వర్యంలో శనివారం ఆర్‌ఐఒ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు క్రీడలు, మానసిక వికాసం లేకుండా తరగతి గదిలో ఖైదీలుగా బంధిస్తూ నిర్బంధ విద్యను అమలు చేస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు అస్లాంబాష, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు నవదీప్ తదితరులు పాల్గొన్నారు.


సూర్య www.suryaa.com



# సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత

- కూటమి ప్రభుత్వ హయాంలో రైతులకు ప్రాధాన్యత
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- గత ప్రభుత్వపాలనపై మండిపడ్డ నాయకులు
- టీడీపీ ఇంఛార్జ్, కూడా ఛైర్మెన్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాంలో పెండింగ్ ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యమని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘువేంద్రరెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంత్రాలయం మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి జీరా గణే ష్ అధ్యక్షతన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న, బిజెపి ఇంచార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గుడని, తను చేసిన అవినీతిలో అధికారులు సొంత పార్టీ నాయకుల్లో ఇరికించిన మహా ఘనుడని విమర్శించారు. తన సొంత తల్లిని చెల్లిని మోసం చేసిన వాడని ఆరోపించారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న కూడా ఛైర్మన్,టిడీపీ ఇంచార్జ్

జగన్ నమ్ముకున్న వాళ్లంతా జైలు పాలయ్యారన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ మాట్లాడుతూ, రైతుసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నేరవేర్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ఉంటే వారికి భరోసా ఇవ్వడంతో ఈ ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టినందుకు మభ్య పెట్టేందుకు వైసీపీ నాయకులు బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ కింద రూ.27.9కోట్లు మంజూరయ్యాయన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ వ్యవసాయ పరికరాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. అవసరమైన వారు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. టీడీపీ పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి,రాగమ్మ, అయ్యన్న, ఆంజనేయులు, నరసన్న, టీడీపీ నాయకులు రమాకాంత్‌రెడ్డి, ముత్తురెడ్డి, రామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, టిప్పుసుల్తాన్, సాయిబాబా, సతీష్ నాయుడు, యువ నాయకులు రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి, డైరెక్టర్లు డిసి తిమ్మప్ప, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు జీరా గణేష్, శేషాద్రి, వరప్రసాద్, హెచ్‌ఓ సువర్ణ, సిఐ రామాంజులు, ఎస్.ఐ విజయ్ కుమార్, నరసింహాచారి, నరసింహులు, శివ, పోలీ వీరేష్ శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలు ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్

**– ఎమ్మెల్యే కె ఈ శ్యామ్ కుమార్**

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గంలో 65 లక్షల నిధులతో ప్రతి రోజు ఒక పూటకు 300మందికిపైగా రూ.5 లకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటిన్లను ప్రారంభిస్తున్నారని ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గ్రామపంచాయతీ సమీపంలో అన్న క్యాంటిన్‌కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో అన్నక్యాంటిన్లను నిర్వీర్యం చేసి పేదవాడి కడుపుకొట్టారన్నారు. ఇప్పటివరకు పట్టణాల్లో, జిల్లా కేంద్రాల్లో పరిమితమైన అన్న క్యాంటిన్లు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయడం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భరత్ నాయక్, ఎంపిడిఓ కవితారెడ్డి, టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, ప్రమోద్ కుమార్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్న క్యాంటిన్‌కోసం భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కె.ఈ

# సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే..

**బైక్ ర్యాలీ నిర్వహించిన వీరభద్ర గౌడ్..**

**హాలహర్వి,ఆలూరు,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఏడాది సుపరి పాలనలోతొలి అడుగు కార్యక్రమం ఆలూరు, హాలహర్వి లలో టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలూరులో బెల్లెగుండు ఆంజనేయ స్వామి విగ్రహం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ లో గజమా లతో కార్యకర్తలు సత్కరించా రు. అలాగే హాలహర్వి బస్టాం డ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఏడాది పాలనలో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను తెలిపారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా వృ ద్ధాప్య పింఛన్లు, తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,గ్రామీణ రోడ్ల నిర్మాణం, త్రాగునీటి ప్రాజె క్టులు, యువతకు ఉపాధి వంటివి సాధించామని అన్నారు. ప్రజలకు సంక్షేమా పథకాలు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ంఘు రెడ్డి,అశోక్ యాదవ్,నరసప్ప,రాంనాథ్ యాదవ్, రాము యాదవ్,మల్లికార్జున, బసవరాజు,కిష్టప్ప,రమేష్,కృష్ణమ నాయుడు,అంజి, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపి నాయకుడు వీరభద్ర గౌడ్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**– 5తులాల బంగారు, రూ.2లక్షల నగదు అపహరణ**



ఇంటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టిన దృశ్యం



చిందరవందరగా పడి వున్న దుస్తులు, సామాను

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి ఇంట్లో ఉన్న 5తులాల బంగారు, రూ.2లక్షల30వేల నగదును ఎత్తుకెళ్లిన సంఘటన త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న యశ్వంత్ తన చెల్లెలి పెళ్లికి పత్రికలు పంచేందుకు శుక్రవారం రాత్రి 6గంటల సమయంలో ఇంటికి తాళం వేసి కుటుంబ సమేతంగా బంధువుల ఊరికి వెళ్లాడు. శనివారం ఉదయం వచ్చి చూసుకునే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న సామాను చిందరవందరగా పడి ఉండడంతో దొంగతనం జరిగిందని గ్రహించి వెంటనే త్రీటౌన్ పోలీసులకు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి దొంగతనం జరిగిన విధానాన్ని పరిశీలించి, చుట్టుపక్కల వారిని విచారించి యశ్వంత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని త్రీటౌన్ ఎస్ఐ మల్లికార్జున తెలిపారు.

# నాగాలూటి నాపరాతి గనుల్లో జీలటెన్ స్టిక్స్ 113 లభ్యం : ఎస్ఐ ఓబులేష్




కంప్రెసర్‌ను పోలీస్టేషన్లో ఉంచిన వైనం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలోని నాగులుటి గ్రామంలో 113 జిలేబిషన్ సిక్స్ లభ్యమైనట్లు ఎస్సై ఓబులేసు తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల మేరకు అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాకు సూర్యపేటకు చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి,నాగలూటిగ్రామానికి అత్యంత సమీపంలో నాపరాతిగనుల్లో బ్లాస్టింగ్ చేస్తుండగా ఎస్సై ఓబులేష్ కు తెలిసిన సమాచారం మేరకు వెళ్లి ట్రాక్టర్ కంప్రేసర్ వాహనాన్ని, స113 జిలేటెన్ స్టిక్స్లును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఓబులేసు తెలిపారు అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేయవద్దని హెచ్చరించిన గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పత్తికొండ మండలం చక్రాల గ్రామంలో రైతు సేవ కేంద్రంలో ఎమ్మెల్యే అన్నదాత సుఖీభవ పథకంను ప్రారంభించారు. పిఎం కిసాన్ లబ్దిదారులకు చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడే అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిసిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నేరవేరుస్తుందన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా, అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5వేలు కేంద్రం వాటా రూ.2వేలు కలుపుకొని రైతుల అకౌంట్లలో రూ.7వేలు జమ చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ పరికరాలు అందజేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే రైతులకు వ్యవసాయ పనిముట్లు డ్రిపక్ పరికరాలు సబ్సిడీ కింద అందజేశామన్నారు. ఆర్డీఓ భరత్ నాయక్, ఏడిఏ మోహన్, విజయ్ కుమార్, ఎంపిడిఓ కవిత, టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, ప్రమోద్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బత్తిన లోక్‌నాథ్, సందోలి రంగప్ప, చక్రాల ఎంపిటీసీ రాజు, ముని నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# రక్షా ప్రైవేటు ఆసుపత్రికి షోకాజ్ నోటీస్

**– జిల్లా వైద్యాధికారి శాంతికళ**

**కర్నూలు వైద్యం మేజర్‌న్యూస్ :** నగరంలోని రక్షా ప్రైవేటు ఆసుప త్రికి షోకాజ్ నోటీసలు ఇచ్చినట్లు జిల్లా వైద్యాధికారి శాంతికళ తెలి పారు. ఆమె తెలిపిన వివరాల మేర కు నంద్యాల జిల్లాలోని పగిడ్యాల గ్రామంలో ఓ సంఘటనపై వచ్చిన ఫిర్యాదు మేరకు ప్రైవేటు ఆసుప త్రికి శనివారం తనిఖీకి వెళ్లగా సంబంధిత ఆసుపత్రి మేనేజ్‌మెం ట్, డాక్టర్లు, సిబ్బంది ఎవ్వరు అందుబాటులో లేకపోవడంతో కొద్దిసేపు వేచి ఉన్నా ఎవరూ స్పందించకపోవడంతో వెనుదిరిగి ప్రైవేటు ఆసుప్రతి యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో డిఐఓ డాక్టర్ నాగప్రసాద్‌బాబు, డిఈఎంఓ శ్రీనివాసులు శెట్టి, మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలతలు వున్నారు.

# వార్డులకు నోడల్ అధికారుల నియామకం

- 52 వార్డులకు 15 మంది పర్యవేక్షక అధికారులు
- ప్రతిరోజూ వార్డులను సందర్శించి నివేదికలు ఇవ్వాలని ఆదేశం
- ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు క్రైమ్, మేజర్ న్యూస్ :** నగరంలో పరిపాలన సౌలభ్యంలో భాగంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ఆక్రమణలు తొలగింపు, సి %డ% డి వేస్ట్ మేనేజ్మెంట్, తదితర పనులు, కార్యక్రమాల పర్యవేక్షణకు నగరపాలక కమిషనర్ ప్రత్యేక అధికారులను నియమించారు. ఒక్కొక్క అధికారికి కొన్ని వార్డులు కేటాయించి, వాటికి నోడల్ అధికారిగా వ్యవహరించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతిరోజు ఉదయం 7:30 నుండి 9 గంటల వరకు శానిటేషన్, ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులతో కలిసి కేటాయించిన వార్డులను సందర్శించాలని, సాయంత్రం 5 లోపు ఆయా వార్డుల్లో అభివృద్ధి పనుల పురోగతి, కార్యక్రమాల అమలు స్థితిగతుల ను నివేదికలు సమర్పించా లని కమిషనర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**నోడల్ అధికారి - వార్డులు**

1. కె.ఎం.డి.జునైద్ (రెవెన్యూ అధికారి) - 1, 2, 3, 52
2. జి.మనోహర్ రెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) - 4, 5, 6, 7
3. యస్.అంజాద్ బాష (టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్) - 17, 18
4. డి.క్రిష్ణలత (డిఈఈ) - 8, 9, 10, 11
5. కె.జనార్ధన్ (ఏఈ) - 12, 13, 46, 47
6. జి.గిరిరాజు (డిఈఈ) - 14, 15, 16
7. టి.వెంకటేశ్వర్లు (సీనియర్ ఎంటమోలాజిస్ట్) - 42, 43, 44, 45
8. సి.వి.ఆర్. వైష్ణవి (ఏఈ) - 48, 49, 50, 51
9. గంగాధర్ (డిఈఈ) - 22, 23, 24, 25
10. సి.నరేష్ కుమార్ (డిఈఈ) - 19, 20, 21
11. ఇ.ప్రవీణ్ కుమార్ రెడ్డి (ఏఈ) - 26, 27 %డ 29, 30, 31
%12. డాక్టర్ బి.మల్లన్న (వెటర్నరీ సర్జన్) - 28, 32
13. ఆర్.భాను ప్రతాప్ (ఏఈ) - 33, 34, 35
14. కె.విజయలక్ష్మి (హార్టికల్చర్ ఏడి) - 36, 37 41
15. టి.అబ్దుల్ వాజిద్ (ఇంచార్జీ రెవెన్యూ అధికారి) - 38, 39, 40